# బృహదారణ్యకోపనిషత్

తెలుగు సేత

**డా. ఈశ్వర వరాహ నరసింహం**

(అవిభక్త మద్రాసు రాష్ట్ర మందు వైద్యాధికారి)

(1898–1974)

ఎమెస్కో

## అధ్యాయం – ౧. బ్రాహ్మణం – ౧
## (అశ్వ శబ్దవాచ్య సంసారాధ్యయనమ్)

**ఉషా వా అశ్వస్య మేధ్యస్య శిరః । సూర్యశ్చక్షుర్వాతః ప్రాణోవ్యాత్త – మగ్నిర్వైశ్వానరః సంవత్సరః సంవత్సరం ఆత్మా అశ్వస్య మేధ్యస్య ॥౧ క॥**

**అర్థము:** సంపూర్ణముగ దెలియుటకు యోగ్యమైన సంసారమునకు నిశ్చయముగా ప్రాతః కాలము శిరస్సు, సూర్యుడు నేత్రము, బాహ్యావాయువు ప్రాణము, వైశ్వానరాగ్ని స్పష్టమైన ముఖము, సంవత్సరము శరీరమునైయున్నవి.

౧. **ఉషా**= "ఉషాః కస్మాదుచ్ఛతీతి సత్యా రాత్రేనపరః కాలః" (యాస్కాచార్యుడు). ప్రభాత మనియు, బ్రహ్మముహూర్త మనియు యీ కాలమున 'ఉషా' శబ్దమున కర్థమై యున్నది.

వేదములలో 'ఉషా' శబ్దము:

ఏషా దివో దుహితా ప్రత్యదర్శి జ్యోతిర్వసానా సమనా పురస్తాత్ ।
ఋతస్యపన్థా మన్వేతి సాధు ప్రజానతీవ న దిశో మినాతి ॥ఋ.౧ –౧౨౪–౩॥

**అర్థము :** ప్రకాశరూప వస్త్రధారణముతో ద్యులోక కన్యయైన ప్రాతర్వేలారూప దేవియగు 'ఉష' పూర్వదిశయందన్యదినములయందెట్లో అట్లేయగుపడును. తెలిసియున్న స్త్రీవలె సూర్యమార్గమున బోవుచున్నది. దిశలనుతప్పుటలేదు.

**అభ్రాతేవపుంస ఏతి ప్రతీచీ గర్తారు మివసనయే ధనానామ్ జాత్యేవ పత్య ఉశతీ సువాసా ఉషాహస్రేవనింణీతే అప్సః ॥ఋ. ౧ – ౧౨౪–౭॥**

**అర్థము:** ఇచ్ఛానుసారముగ సుందరవస్త్ర సుభూషితయై కొంచెము చిరునవ్వుతోనున్న పతిని సమీపించి నిజరూపమును ప్రకాశింపజేయు పతివ్రత వలెను, 'ఉషా' దేవి భ్రాతృహీన కన్యవలె ఆకాశరూప న్యాయాలయమును అధికార లాభమునకై యెక్కినట్లు గాను, పూర్వదిశ నుండి పశ్చిమ దిశకు ఏగుచుండును. (ఈ మంత్రమున కనేక అర్థములు ఉన్నవి) ఈ విధముగ ఉషా ప్రశంస వేదములలో అనేక పర్యాయములు వచ్చును.

ఈ ఉపనిషత్తులో సృష్టిని అశ్వరూపముగజెప్పి, శిరస్సు ప్రధానము గావున ఈ అశ్వరూప సృష్టికి 'ఉష' శిరస్సువంటిదని చెప్పెను. మానవుడు మేల్కొనగానే తొలుత శిరస్సు నుపయోగించును. బాల్యావస్థయందు కొంచెము ప్రకాశముండి తదనంతరము జ్ఞానరూప ప్రకాశము క్రమక్రమముగా వచ్చుచుబోవునట్లు, 'ఉష' ప్రథమమున అప్రకాశమై సూర్యుని ప్రకాశమును బట్టి ప్రకాశించుచుండును. ఆ ప్రకారమే వివేకరూప సూర్య ప్రకాశము ననుసరించి సృష్టిలో పదార్థవిజ్ఞానము శిరస్సువల్ల మనకు గలుగుచుండును. కావున 'ఉష' శిరస్సుతో పోల్చబడినది. మఱియును, ఉషాశబ్దమువల్ల అంధకారము అంతరించుటయు సృష్టి ప్రారంభమగుటయు సూచింపబడెను.

**౨. అశ్వ శబ్దము:** లోకములో నశ్వ శబ్దము పశువాచికముగా నున్నది; కానీ వేదముల యందనే కార్థములకు ప్రయోగమైయున్నది. సంపూర్ణబ్రహ్మాండమునకు అశ్వశబ్దమే ఉపనిషత్తులో నున్నది.

"అశ్నుతే వ్యాప్నోతీత్వ స్వః" "అశూ వ్యాప్తౌ సంఘాతే చ"

అశ్వ శబ్దము జగద్వాచిక మనుటకు ఋగ్వేదములో౨–౩౫–౬ ''అశ్వ స్యాత్ర – జనిమాఽ స్య చ–"

**౩. మేధ్య:** ''మేధృసంగ మే చ''; ౧. మేధా, ౨. హింసన, ౩. సంగ మార్థములందు మేధృ ధాతువు గ్రహించబడును.

**4. వైశ్వానరః+అగ్ని+వ్యాత్తమ్:** సర్వపదార్థము లందు ననుగతమై విద్యుత్తని చెప్పబడు నట్టి యాగ్నేయ శక్తి వైశ్వానరము –

"యో విశ్వాన్ సకలాన్ నరాన్ పదార్థాన్ నయతి స వైశ్వానరః"

అశ్వస్య మేధ్యస్య+సంవత్సర : ఆత్మా – ఆత్మ శబ్దము శరీరమునకును, సంవత్సర శబ్దము కాలప్రవాహము నకును ద్యోతకములు.

**ద్యౌః పృష్ఠ మన్తరిక్ష ముదరం పృథివీ పాజస్యమ్, దిశః । పార్శ్వే, అవాన్తరదిశః పర్శవ ఋతవోఽంగాని మాసాశ్చార్ధ మాసాశ్చ పర్వాణహోరాత్రాణి ప్రతిష్ఠా నక్షత్రాణ్యస్థీని సభో మాంసాని । ఊవధ్యం సికతాః, సిన్ధవో గుదా యకృచ్చ క్లోమాన శ్చ పర్వతాః, ఓషధయశ్చ వనస్పతశ్చ లోమాన్యుద్యన్ పూర్వార్థో ని మ్లోచన్ జఘనార్థో యద్వి**